క్లుప్తంగా

'జయహో ఇంద్రన్న' ఆవిష్కరణ



సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వెన్నెల డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రచించిన జయహో..ఇంద్రన్న.. పాటను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన పేరు మీద పాట రచించిన డ్యాన్స్ అకాడమీ బృందానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో నాయకులు అల్లోల మురళీధర్ రెడ్డి, చెనికారపు నరేశ్, అకాడమీ డైరెక్టర్ ధనరాజ్ తదితరులు ఉన్నారు.

శివాజీ బాటలో నడవాలి



విగ్రహం ఆవిష్కరిస్తున్న నాయకులు

భైంసారూరల్: యువత శివాజీ చూపిన బాటలో నడవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావుపటేల్ అన్నారు. మండలంలోని మహాగాంలో ఆదివారం హిందూవాహిని శాఖ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాకేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ జేకేపటేల్, హిందూవాహిని నాయకులు సరికొండ శ్రీనివాస్, సభ్యులు తదితరులు ఉన్నారు.

సన్మానం

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాజేశ్వర్ రాజనీతిశాస్త్ర విభాగంలో, చైతన్యకృష్ణ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇటీవల పీహెచ్‌డీ పట్టాలను పొందారు. ఆదివారం పంచాయతీ కార్యాలయంలో వారిని సన్మానించారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గంగాధర్, రవికిరణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

కడెం: మండల కేంద్రంలో నిర్వహించిన కడెం ప్రీమియర్ లీగ్(కేపీఎల్) క్రికెట్ టోర్నీ విజేతగా దిలయన్స్ జట్టు.. రన్నరప్‌గా కింగ్స్–11 జట్టు నిలిచింది. ఈ మేరకు ఆదివారం విజేతలకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ ట్రోఫీలు అందించారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా చోటు, బెస్ట్ బౌలర్లుగా గణేశ్, ఇమ్రాన్‌కు బహుమతులు అందజేశారు. ఎంపీపీ అలెగ్జాండర్, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, సర్పంచ్ గంగన్న, ఇందూర్, లక్ష్మణ్, రఫీక్, సతీశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్లూర్‌లో పోటీలు ప్రారంభం

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో కేపీఎల్ (కల్లూర్ ప్రీమియం క్రికెట్ లీగ్) పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. దసరా పండుగ నేపథ్యంలో గ్రామంలోని యువకులు, ఉద్యోగులు కల్లూర్ చాలెంజర్స్, కల్లూర్ కింగ్స్, కల్లూర్ కాపిటల్స్, కల్లూర్ రైడర్స్, కల్లూర్ సన్ రైజర్స్, కల్లూర్ లయన్స్, కల్లూర్ ఇండియన్స్, కల్లూరు టైగర్స్ ఎనిమిది జట్లుగా విడిపోయి రెండు రోజులు ఆడనున్నారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన నాయకులు

ఖానాపూర్: పట్టణంలో వైఎస్సార్‌టీపీలో ఆదివారం పలువురు చేరగా ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ లోకిని రాము వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బల్గం రవీందర్, వెంకటరమణ, సాయిపవన్, చందు, తేజ, అభిరామ్, గోపాల్, రాజేశ్, మంజునాథ్, విష్ణు, షకిల్ తదితరులు ఉన్నారు.

గజ్జలమ్మ దేవికి పూజలు

కుంటాల: మండల కేంద్రంలో ఆదివారం శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్జలమ్మ దేవికి అభిషేకం, అలంకరణతోపాటు పల్లకి సేవలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఎస్సై హన్మాండ్లు, గురుస్వాములు కడార్ల హరిప్రసాద్, చిప్ప సంజీవ్, దత్తాద్రి, గంగాధర రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(కే)లో ఆదివారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ ఎన్నికల ప్రచారం చేశారు. పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పలు ఆలయాల్లో పూజలు చేశారు. మోహిద్, లక్ష్మి, నర్సయ్య, మలయ్య, శ్రీనివాస్, శ్రావణ్, శంకర్ తదితరులున్నారు.



బతుకమ్మలు ఎత్తుకున్న యువతులు



శాస్త్రీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద బతుకమ్మలతో మహిళలు

సద్దుల బతుకమ్మ సంబురం

నిర్మల్‌టౌన్: సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో పలుచోట్ల వైభవంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఒకచోట ఉంచి బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో... బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో...అంటూ ఆడిపాడారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలో పాల్గొని కోలాటం ఆడారు. శాస్త్రీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం ఆవరణతోపాటు పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి తన ఇంటి ఆవరణలో ఏఎన్‌రెడ్డి కాలనీవాసులు బతుకమ్మ ఆడారు.



బతుకమ్మతో మహిళ



ఏఎన్‌రెడ్డి కాలనీలో..



వేడుకలో కుటుంబసభ్యులతో మంత్రి ఐకేరెడ్డి

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

కుభీర్: నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిర్పెల్లితండాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. సెర్పెల్లి గ్రామస్తులు అడిగిన రోడ్లు, చౌకధరల దుకాణం, సెల్‌టవర్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సిర్పెల్లి తండా, చొండి తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ చవాన్‌శంకర్, పీఏసీఎస్ చైర్మన్ గంగాచరణ్, మండలాధ్యక్షుడు అనిల్, సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, విజయ్, బాలాజీ, ఎంపీటీసీ శ్యాంరావ్, నాగలింగం, రతన్ తదితరులు ఉన్నారు.

పలువురి చేరిక..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమక్షంలో సిర్పెల్లికి చెందిన సుమారు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ విజయ్, గణపతి, క్రాంతి, నాగేష్, రూప్‌సింగ్, ప్రకాశ్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

లోకేశ్వరం: మండలంలోని భాగాపూర్ గ్రామానికి



కుభీర్: సిర్పెల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం భైంసాలోని పార్టీ కార్యాలయ ఆవరణలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజూర సర్పంచ్ ముత్తగౌడ్, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం..

భైంసా: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ బాసర మండలాధ్యక్షుడు కోర్వశ్యామ్ ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని కౌట గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆలోచించే విఠల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, మల్కన్న యాదవ్, రామారావు, జ్ఞానిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు



కుభీర్‌లో టపాసులు కాలుస్తున్న బీజేపీ నేతలు



నిర్మల్‌లో మహేశ్వర్‌రెడ్డి మిఠాయి ఇస్తున్న నేతలు

లోకేశ్వరం: బీజేపీ రాష్ట్రశాఖ ముధోల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రామారావు పటేల్‌కు టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం మండలంలోని పంచగుడి, వట్టోలి, ధర్మోర, అబ్దుల్లాపూర్, రాయపూర్‌కాండ్లీ గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

కుభీర్: ముధోల్ ఎమ్మెల్యే టికెట్‌ను రామారావ్ పటేల్‌కు కేటాయించడంతో బీజేపీ కార్యకర్తలు మండల కేంద్రంలో టపాసులు కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్, నాయకులు జావెద్‌ఖాన్, ఉప్పు దత్తాత్రి, నాగేందర్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల లిస్టులో నిర్మల్ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేరు ప్రకటించడంపై ఆపార్టీ కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మహేశ్వర్‌రెడ్డికి.. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ మిఠాయి తినిపించారు. కార్యక్రమంలో అంజు కుమార్‌రెడ్డి, భూపతిరెడ్డి, రాచకొండ సాగర్, అరవింద్, లింగారెడ్డి, విలాస్, అనిల్, భాస్కర్, నరేశ్, చరణ్ పాల్గొన్నారు.

కుంటాల: ముధోల్ ఎమ్మెల్యే టికెట్‌ను పవార్ రామారావుపటేల్‌కు బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. దీంతో ఆదివారం కల్లూర్, కుంటాలలో ఎంపీపీ అప్క గజ్జారాం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, గజేందర్, ప్రణయ్‌రావు, గజ్జారాం, మహేందర్, వెంకట్‌రావు, సోమకిషన్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

భీమ్ అడుగుజాడల్లో నడవాలి

నిర్మల్‌టౌన్: ఆదివాసీ హక్కుల పోరాడిన కుమురం భీమ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కుమురం భీం జయంతిని ప్రజాసంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోశెట్టి, చిన్నయ్య, మంద మల్లేశ్, లక్ష్మణ్, సత్తయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలోని కుమురం భీమ్ విగ్రహానికి ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం నాయకులు ముచ్చింద్ల భోజన్న, ఎర్రం గంగన్న, తోట మల్లేశ్, గంగారాం, నర్సారెడ్డి, రాజ్ మహ్మద్, వీరయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని జోహర్‌పూర్, పుస్పూర్ గ్రామాల్లో ఆదివాసీ నాయకులు భీమ్ జయంతి నిర్వహించారు. సర్పంచ్ సంగెం నర్సయ్య, పోసాని, దిగంబర్, ప్రశాంత్, భోజన్న, నర్సయ్య, రమేశ్, పోతన్న ఉన్నారు.

తానూరు: ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పుండలిక్ అన్నారు. ఆదివారం మండలంలోని మొగ్గి గ్రామంలో భీమ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ లచ్చన్న, నాయకులు నాగనాథ్, దర్శన్, అనిల్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



లోకేశ్వరం: జోహర్‌పూర్‌లో ఆదివాసీల నివాళి

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: పట్టణంలోని పంచముఖి హనుమాన్ చౌరస్తాలో కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్‌నాయక్, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరి లక్ష్మినర్సయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాసమల్ల అశోక్, జంగు, రషీద్ తదితరులు ఉన్నారు.



సోన్‌లో విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



నిర్మల్‌లో భీమ్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల నేతలు

సోన్: మండలంలోని సోన్, పాక్‌పట్ల గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో భీం జయంతి నిర్వహించారు. సర్పంచ్ వినోద్‌కుమార్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మోహినొద్దీన్, దాసరి శ్రీనివాస్, మార గంగారెడ్డి బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు సిద్ధం..

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో సోమవారం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్‌జీ తదితర వక్తలు హాజరవుతారని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాట్లను సీఐ మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజేందర్, ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్ పరిశీలించారు.



సిద్ధమైన రావణాసురుడి బొమ్మ

మున్సిపల్ చైర్మన్‌కు ఆహ్వానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే దసరా వేడుకలకు హాజరు కావాలని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఈశ్వర్‌కు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతకుముందు వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు ముప్పిడి రవి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో గంగనీళ్ల జాతర

లోకేశ్వరం: మండలంలోని గొడిసెర, లోకేశ్వరం గ్రామాల భక్తులు ఆదివారం గంగనీళ్ల జాతర నిర్వహించారు. తమ గ్రామాల్లోని భక్తులు పోచమ్మతల్లి నగలను సమీపంలోని గోదావరి నదికి తీసుకెళ్లి శుద్ధి(జలాభిషేకం) చేయించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులతో గ్రామదేవతలకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



గొడిసెరలో భక్తుల ఊరేగింపు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆభరణాలను శుద్ధి చేసేందుకు దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వి గోదావరికి వెళ్లి వచ్చారు. ఆదివారం గ్రామస్తులు స్వాగతం పలికారు.

సోన్: ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం గిన్నూర్ పోచమ్మతల్లి ఆభరణాలను శుద్ధి చేసేందుకు శనివారం సాయంత్రం మండలంలోని కడ్తాల్ గోదావరి వద్దకు వచ్చారు. వారికి కడ్తాల్ గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం మంగళహారతులు భాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించి గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా శరన్నవరాత్రులు



లక్ష్మణచాంద: రాచాపూర్‌లో బోనాలు, మంగళహారతులతో వస్తున్న మహిళలు

లోకేశ్వరం: దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మండలంలోని అబ్దుల్లాపూర్, ధర్మోర, కన్కపూర్, లోకేశ్వరం, పంచగుడి గ్రామాల్లో ఆదివారం దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అబ్దుల్లాపూర్‌లో భక్తులు హోమం నిర్వహించగా భక్తులు మంగళహారతులతో తరలివచ్చి పూజలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే), రాచాపూర్ గ్రామాల్లో దుర్గామాతకు భక్తులు బోనాలు సమర్పించారు. బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, గంగాధర్, నరేశ్, చిన్నారెడ్డి, మహేశ్, ముత్యం, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని గట్టు మైసమ్మ, మార్కెట్‌లోని మహాలక్ష్మి ఆలయాల్లో అమ్మవారికి పూజలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణ, తదితరులు గట్టు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఖానాపూర్: మండలంలో దుర్గాదేవి మండపాల వద్ద ఆదివారం కుంకుమపూజలు, అన్నదానాలు నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ దుర్గామాత మండపంలో బీజేపీ జిల్లా నాయకులు రితీశ్ రాథోడ్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, అనిల్‌రావు, ఎంసీ గంగాధర్, నాయిని సంతోశ్ తదితరులు పూజలు చేశారు. బాదన్‌కుర్తి పంచాయతీలోని కొత్తపేట్‌లో ఆదివారం లింగార్చన మహోత్సవం నిర్వహించారు. అనంతరం దుర్గామాతకు నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు.

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, గోడిసీర్యాల, రేవోజీపేట, కొత్తగూడెం గ్రామాల్లోని దుర్గాదేవి మండపాల వద్ద బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ సింగరి కిషన్, జెడ్పీటీసీ శారద, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య యాదవ్, రాజనర్సయ్య, శివయ్య, శ్రీనివాస్, గోపి, సుధాకర్, గంగన్న, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో దుర్గాదేవి మండపం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసి యజ్ఞంలో పాల్గొన్నారు. ప్యాక్స్ సీఈఓ నాగభూషణం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



లోకేశ్వరం : అబ్దుల్లాపూర్‌లో హోమం చేస్తున్న భక్తులు



దస్తురాబాద్ : కొల్లగూడెంలో జాన్సన్ నాయక్ పూజలు



కుంటాల: కల్లూర్‌లో యజ్ఞంలో పాల్గొన్న మహిళలు

బీజేపీలో చేరిక

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ శంకర్, శ్రీనివాస్, సుభాశ్, హరీశ్‌తో పాటు నాయకులు ఆదివారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేణుగౌడ్, నడిపి సాయన్న, చిన్నయ్య, భీమేశ్ పాల్గొన్నారు.

నేటి ప్రచారానికి రావాలి

భైంసారూరల్: మండలంలోని సిరాల గ్రామం నుంచి సోమవారం బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని.. పార్టీ శ్రేణులు రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు భూమారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శివాలయంలో పూజల అనంతరం ప్రచారం ప్రారంభిస్తామని పేర్కొన్నారు.